# గోదావరి వరద ప్రాంత గ్రామాల్లో పర్యటించిన తాసిల్దార్, ఎంపీడీవో

**అయినవిల్లి , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం లో గోదావరి వరద భద్రాచలం మరియు ధవలేశ్వరంలో పెరుగుతున్నందున వరద ముంపు గ్రామంలో వీరవల్లిపాలెం, అయినవిల్లి లంక, పొట్టిలంక, కొ0డుకుదురు లంక, తొత్తరమూడి, చింతన లంక, మడిపల్లిలంక, ఎదురు బిడియం కాజ్వే తదితర పల్లపు ప్రాంతాలను అయినవిల్లి తాసిల్దార్ విద్యాపతి, ఎంపీడీవో జీ. సరోవర్ విస్తృతంగా పర్యటించి ఆయా గ్రామాల్లో వరదకు గురయ్యే ఆవాస పల్లపు ప్రాంతములను గుర్తించి గోదావరి వరద ఎక్కువగా పెరిగినచో గ్రామస్థాయిలో గల పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, గ్రామస్థాయి టీం మీ గ్రామాలకు అందుబాటులో ఉండేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారి యొక్క ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపినారు అదేవిధంగా స్థానిక శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ వారి యొక్క సూచనల ప్రకారం లంక గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగినదన్నారు. వీరి వెంట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ సర్పంచులు సలాది బుచ్చిరాజు, కాకర శ్రీనివాసరావు, కోనే వెంకటలక్ష్మి, మేడిది ప్రసాద్, కుమ్మరి మాధవి వెంకటరమణ, ఎంఈఓ శ్రీనివాసరావు, ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల పెద్దలు, రైతులు, పంచాయతీ కార్యదర్శులు, రెవిన్యూ కార్యదర్శులు, పంచాయితీ రెవెన్యూ గ్రామ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర అగ్రి రిటైల్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట నాగిరెడ్డి ఎన్నిక

**- కాకినాడ జిల్లా కమిటీ చైర్మన్ గా నూని వెంకటేశ్వర చౌదరి**



**కాకినాడ రూరల్ , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**

రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించడానికి , వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో రిటైల్ డీలర్స్ అసోసియేషన్ పనిచేస్తుందని రాష్ట్ర పెర్టిలైజర్స్, పెస్టి సైడ్స్ అండ్ సీడ్స్, డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వజ్రాల వెంకట నాగిరెడ్డి పేర్కొన్నారు. కాకినాడ జిల్లా అసోసియేషన్ , కార్యవర్గ సభ్యుల ఎన్నిక స్థానిక ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ఒక ప్రైవేట్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ గా నూని వెంకటేశ్వర చౌదరి, జిల్లాలో వివిధ మండలాల నుండి కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫెర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట నాగిరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ సంచాలకులు విజయ్ కుమార్ ను డీలర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన కమిటీ తో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. కార్యక్రమం లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఫెర్టిలైజర్స్,పెస్టి సైడ్స్ అధ్యక్షులు చంద్రం గోవిందరాజు,రాష్ట్ర పెర్టిలైజర్స్, పెస్టి సైడ్స్ అండ్ సీడ్స్, డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొంతు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కొత్తపల్లి విజయ్ కుమార్, వివిధ మండలాల డీలర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజల సహకరిస్తేనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది : డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్

**- ప్లాస్టిక్ వాడకంను తగ్గించాలని పుల్లేటికుర్రులో అవగాహన**

**అంబాజీపేట , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**




ప్రభుత్వ లక్ష్యం ఏదైనా ప్రజలు సహకరిస్తేనే నెరవేరుతుందని, అనారోగ్యాలకు గురవుతున్న ప్లాస్టిక్ను నిషేధించాలని ఎన్నిసార్లు అవగాహన ర్యాలీలు, సదస్సులు పెట్టినా స్థానిక ప్రజలు సహకరిస్తేనే సాధ్యమవుతుందని డిప్యూటీ ఎంపీడీవో కంచి శ్రీనివాస్ అన్నారు. మండలం లోని పుల్లేటికుర్రు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్లాస్టిక్ పేపర్ వాడటం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు చర్యలు, శానిటేషన్ చర్యల్లో భాగంగా గ్రామ పంచాయతీ, ప్రజారోగ్య సిబ్బంది సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ కాఫీ హొటల్స్, తినుబండార బళ్ళు, మాంసం, చేపలు విక్రయ దుకాణాలు, మిఠాయి దుకాణాలలో ప్లాస్టిక్ పేపర్, రీసైక్లింగ్ పేపర్లలలో ఇచ్చిన ఆహార పదార్థాలను భుజించరాదని ప్రజలకు, వాటిని వినియోగించవద్దని దుకాణ దారులకు చెప్పడం జరిగిందన్నారు. కాఫీ హొటల్స్ లో విరివిగా ఉపయోగించే రీసైక్లింగ్ పేపర్ వినియోగించడం వలన ప్రజలు క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారని, సదరు ప్లాస్టిక్ పేపర్ స్థానే వీటిని ఉపయోగించాలని అరటి ఆకులు, మోదుగు ఆకులను దుకాణదారులకు పంచిపెట్టారు.

ప్రభుత్వం ఆదేశాలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని లేనియెడల అపరాధ రుసుము విధించడంతో పాటు ప్లాస్టిక్ మెటీరియల్ ను స్వాధీనం చేసుకుంటామని శ్రీనివాస్ హెచ్చరించారు. గ్రామ సర్పంచ్ జల్లి బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి వి.లక్ష్మీపతి, ఆరోగ్య సిబ్బంది పి.ఏసుబాబు,ఎస్కే. షైనా, కె.అరుణ, సచివాలయ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నబాబు కుటుంబ సభ్యులకు పలువురు పరామర్శ



**కాకినాడ రూరల్ , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**

పితృవియోగంతో బాధపడుతున్న మాజీ మంత్రి కురసాల కన్నబాబు కుటుంబ సభ్యులను గురువారం పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ శాసనసభ్యులు పరామర్శించారు. వైసిపి సీనియర్ నాయకుడు కురసాల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందడంతో వైద్య నగర్ లోని కన్నబాబు నివాసం లో ఏర్పాటు చేసిన కన్నబాబు తండ్రి చిత్రపటానికి కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, మాజీ మంత్రి పేర్ని నాని,అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, గొడ్డేటి మాధవి, కొత్తపల్లి భాగ్యలక్ష్మి, శోభ హైమావతి, చిట్టూరి రవీంద్ర, పాముల పుష్ప శ్రీవాణి చంద్రు శ్రీహరి, మారిశెట్టి రాఘవయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే కన్నబాబు ,సోదరుడు కళ్యాణ్ కృష్ణను కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.

# పి నాయకంపల్లి సర్పంచ్ అన్నపూర్ణ ను పరామర్శ

**గండేపల్లి , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**



గండేపల్లి మండలం పి నాయికంపల్లి గ్రామ సర్పంచ్ మలిరెడ్డి అన్నపూర్ణ అనారోగ్యంతో రాజమండ్రి సాయి హాస్పిటల్ లో చికిత్స పొందుతుండటంతో జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి,మాజీ పార్లమెంట్ సభ్యులు గ తోట నరసింహం,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ పరామర్శించి ఆరోగ్య విషయమై డాక్టరు ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడవద్దని తొందరగా కోలుకోవాలని సర్పంచ్ అన్నపూర్ణ కు భరోసా ఇచ్చారు. వారి వెంట సమ్మిట మోహన్, జగ్గంపేట వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గణేష్ రాజా తదితరులు ఉన్నారు.

# లోక కళ్యాణార్థం..వాడ వాడల వెంకన్న కళ్యాణం

**- జనసంద్రంగా మారిన భీమవరం అల్లూరి సాంస్కృతిక కేంద్రం**
**- స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సత్యవాణి దంపతులు**
**- ఏర్పాట్లను పర్యవేక్షించిన డిప్యూటీ కమీషనర్, ఈఓ, నల్లం సూర్య చక్రధరరావు**

**ఆత్రేయపురం , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**



ప్రముఖ పుణ్యక్షేత్రం గా విరాజిల్లుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వాడ వాడల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా గురువారం భీమవరంలో ఏ ఎస్ ఆర్ నగర్ లోని శ్రీ అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఖండవల్లి రాజేశ్వర వరప్రసాదచార్యులు నేతృత్వంలో అర్చకస్వాములు, వేద పండితులు ఎంతో శాస్త్రోక్తంగా కళ్యాణ ఘట్టాన్ని నేత్ర పర్వంగా జరిపించారు. వేలాది భక్తులు తరలిరావడంతో కళ్యాణ వేదిక గోవింద నామస్మరణతో మర్మోగింది.శ్రీ స్వామివారి అమ్మ వార్లకు స్థానిక శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు, సత్యవాణి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. కంకణధారణ,పాదో పక్షాళన, కన్యాదానం, మధుపర్కప్రాశన, సూత్రధారణ, యజ్ఞోప వేతధారణ, తలంబ్రాల, క్రతువును అర్చకులు కన్నులపండువగా నిర్వహించారు. భక్తులు స్వామివారి కళ్యాణాన్ని తలకించి పులకించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాం జనేయులు దంపతు లకు,డిప్యూటీ కమిషనర్, కార్య నిర్వహణాధికారి నల్లం సూర్య చక్రధరరావు స్వామివారి చిత్రపటం, ప్రసాదలను అంద జేశారు.





అనంతరం భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. స్వా మి వారి కళ్యాణ వైభ వాన్ని రాష్ట్ర ంలోని అన్ని ప్రాంతాల ప్రజలు తిల కించేలా వాడ వాడలా వాడపల్లి వెంకన్న కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తెలిపారు. ఈ కార్య క్రమం లో అర్చ కులు, వేద పండితులు, దేవస్థా నం సిబ్బంది, భారీ సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన ఎంఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ మురళి రాజు



**ప్రత్తిపాడు , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త )**

మండలంలో ధర్మవరం గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు వారికి ఆర్థిక సాయం అందించారు. మండలంలో ధర్మవరం గ్రామానికి చెందిన సింగూలూరి శేఖర్ తండ్రి దేవుడు ఇటీవల స్వర్గస్తులైనారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం చేసి శేఖర్ కి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని భరోసా కల్పించారు. గ్రామానికి చెందిన సింగూలూరి సత్తిబాబు మనవడు వెంకటరమణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుని వారి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. నిరుపేదలకు ఏ కష్టం వచ్చినా ఆర్థికంగా తమ ట్రస్ట్ తరపున ఆదుకుంటామని మురళి రాజ తెలిపారు.

ఈ కార్యక్రమంలో బొల్లు నాగేశ్వరరావు,తూపాటి బాబ్జి,యాళ్ల ఏసు,జువ్వల ముసలయ్య,రాపా అప్పన,దడాల నాగభూషణం, రాపా రాజేష్,వుబా దాను,డాక్టర్ బాబు ,బుల్లియ్య,బైరా శ్రీనివాస్,మారెళ్ళ అప్పన్న బాబు,అంబటి గణేష్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జగన్ పర్యటన వాయిదా

**- రాష్ట్రంలో ప్రతి విషయానికి జగన్‌మోహన్ రెడ్డేనా**
**- వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం**
**- ప్రభుత్వానికి జగన్ పేరే రామ నామమైంది.. చంద్రబాబు, పవన్‌పై బొత్స సెటైర్లు!**
**- 16 నెలల్లోనే కూటమి ప్రభుత్వం విఫలం: బొత్స సత్యనారాయణ**



**రాజమండ్రి , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**

ఈ నెల 25న రాజమండ్రిలో వైఎస్ జగన్ పర్యటన వాయిదా పడిందని తెలిపిన ఆయన, ప్రభుత్వంపై పలు విమర్శలు చేశారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో కూర్చుని ఏం చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లపై తీవ్ర విమర్శలు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు ఢిల్లీకి 16 సార్లు వెళ్లినా ఫలితం లేదని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఈ నెల 30న వైజాగ్ జనసేన సమావేశంలో స్టీల్ ప్లాంట్‌పై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. సింగపూర్ పర్యటన పెట్టుబడుల కోసమా లేక పెట్టుబడులు పెట్టడానికా అని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తుందన్న ఆయన.. రాష్ట్ర ప్రభుత్వానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేరే రామనామ స్మరణ అయిందంటూ సెటైర్లు వేశారు.

## ఏలేశ్వరం కమిషనర్ లంచం తీసుకుంటూ ఏసీబీ చెరలో

# డేటా ఎంట్రీ ఆపరేటర్‌తో కలిసి రూ.23 వేల స్వీకరిస్తూ పట్టుబాటు

**గండేపల్లి ( ఏలేశ్వరం) , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**



ఏలేశ్వరం నగర పంచాయతీ కమిషనర్ ఎం.సత్యనారాయణ, డేటా ఎంట్రీ ఆపరేటర్ గుసిడి అరుణాచలం లు రాజమండ్రి అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో చిక్కారు.సివిల్ కాంట్రాక్టర్ టొండరపు రాజబాబు నుంచి 23 వేల రూపాయలు లంచం తీసుకుంటూ గురువారం మధ్యాహ్నం ఏలేశ్వరం శిరిడి కాలనీలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఏలేశ్వరం అర్బన్ పిహెచ్.సి తుది బిల్లు రూ.7.34 లక్షలు విడుదల,రోడ్డు కాంట్రాక్ట్ ఈఎమ్.డి బిల్ రూ.1.05 లక్షలు సి.ఎఫ్.ఎమ్.ఎస్ లో అప్‌లోడ్ చేయించేందుకుగాను లంచం ఇవ్వడానికి అంగీకారం కుదుర్చుకున్నారు.దీంతోకాంట్రాక్టర్ ఎసిబి అధికారులను ఆశ్రయించడంతో పథకం ప్రకారం వారికి డబ్బులు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని డేటా ఎంట్రీ ఆపరేటర్ వేళ్లపై ఫెనాల్ఫ్తలైన్ టెస్ట్ చేయగా పాజిటివ్‌గా తేలింది.ఈ ఆపరేషన్ కు సంబంధించిన ఫైళ్ళను స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్‌ను రాజమండ్రి ఏ సి బి బృందం డీఎస్పీ ఎం.కిశోర్ కుమార్ ఆధ్వర్యంలో సీఐలు ఎన్.వి. భాస్కరరావు, డి.వాసు కృష్ణ, వై.సతీష్, ఎస్ఐ ఎస్.విల్సన్ బాబు తదితరులు విజయవంతంగా నిర్వహించారు.



# ఈ నెల 23న పెద్దాపురంలో ముఖ్యమంత్రి పర్యటన

**స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్రలో పాల్గొంటారని కలెక్టర్ వెల్లడి..ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పి**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**

స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 23న పెద్దాపురం పర్యటనకు అవసరమైన ఏర్పాటులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవిన్యూ పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, పీ4 ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత పెద్దాపురం – జి.రాగంపేట రోడ్డులోని హెలిప్యాడ్, హెలిప్యాడ్ కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, పీ4కు పెద్దాపురం కొండయ్య పేటలోని గృహాలను, సామర్లకోట ఆంజనేయస్వామి విగ్రహం వద్ద ఉన్న పూర్ణ కళ్యాణమండపం ఇతర ప్రదేశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 23న స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యటించనున్నారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజా, ఆర్డీవో కె.శ్రీరమణి, ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బలరామపురంలో మంచినీటి కోసం రోడ్డు ఎక్కిన గ్రామస్తులు

**- అనధికారికంగా పంచాయతీ కోనేరులో వేసిన చేపలు మృత్యువాత**
**- ఆ చెంతనే ఉన్న నీటి బావులు కలుషితం**
**- కోనేరులోని నీటిని తొలగింపుకు పోలీసుల సమక్షంలో పెద్దలు అంగీకారం**
**- పోలీసుల హామీతో విరమించిన ఆందోళన**



**రౌతులపూడి , ఆగష్టు 21 , ( ప్రభాతవార్త ) :**

మండలంలోని బలరాంపురంలో మంచినీటి కోసం గ్రామస్థులు రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. కత్తిపూడి నుండికొట్టాం వెళ్లే రహదారిలో ఈ ఆందోళనతో ట్రాఫిక్ సుమారు గంటన్నర జామైంది. బలరాంపురం పంచాయతీ కోనేరులో అనధికారికంగా చేపలువేశారు. ఆ చేపలు మృత్యువాత పడ్డాయి. దీంతో కోనేరు లోని నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతుంది. కోనేరు చెంతనే రెండు నీటి బావిలు ఉన్నాయి. పూర్వికులు నుండి ఆ బావిల నీటిని మంచినీటిగా గ్రామస్తులు ఉపయోగిస్తారు. చేపల మృత్యువాత వల్ల కోనేరు నీరు కలుషితంతో అక్కడ ఉన్న బావినీరు కలుషితం కావడంతో గత నాలుగు రోజుల నుండిఆ గ్రామ షెడ్యూల్ కులస్తులు మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి కుళాయి సౌకర్యం కూడా లేకపోవడంతో నానా అవస్థలు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేపల మృత్యోవాతవల్ల కలుషితమైన నీటిని బయటకు తరలించి కోనేరుని శుభ్రపరిచి మంచినీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలకు విన్నవించిన పట్టించుకోలేదని ఆ గ్రామస్తులు వాపోయారు. తక్షణం కోనేరు నీటిని బయటకు తరలించి మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. దీనిపై రౌతులపూడి పోలీసుల రంగ ప్రవేశం చేశారు. ఆందోళనకారులతో చర్చించారు. నాలుగు రోజుల నుండి మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్న ఎవరూ పట్టించుకోలేదని, న్యాయంకోసం ఆందోళన చేస్తున్నామన్నారు. పంచాయతీ ఆదాయానికి గండి కొట్టి సొమ్ములు చేసుకుంటున్నా పంచాయతీ కార్యదర్శి ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. తక్షణం పనులు చేపడితే ఆందోళన విరమిస్తామని పోలీసులకు తెలిపారు. వారి వద్దకు సర్పంచ్ పైల సీత, ఎంపీటీసీ సోమారౌతు రవి, సొసైటీ చైర్మన్ పైల పైడిరాజు వచ్చి చర్చించారు. పోలీసులు హామీ తో ఆందోళన వివరించారు.ఈ ఆందోళనలో కొంకి పూడి రాజ్యలక్ష్మి, కొండబాబు, శ్రీరామ్, దయ, శివ, మహేష్, రాంబాబు, కొండయమ్మ తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,"Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps